పారామెడికల్ కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ప్రభుత్వ వైద్య కళాశాల (రిమ్స్)లో పారామెడికల్ డిప్లమో కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశం కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు రిమ్స్ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. డిఎంఎల్, డిఎంఐటి, డిఎఒ, డిఆర్‌టిటి, డిఆర్ఇఎస్‌టి, డిఎంఎస్‌టి, డిఒఎం, డిఆర్‌జిఎ, డిఇసిజి, డిఎఎన్ఎస్, డిఎంపిహెచ్ఎ(ఎం), డిసిఎఆర్‌డిఐం కోర్సులకు ఈనెల 18, 19 తేదీల్లో దరఖాస్తులను రిమ్స్ కార్యాలయంలో స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అప్లికేషన్ డౌన్‌లోడ్, మరిన్ని వివరాల కోసం http//117.192.46.176:8080/appmb వెబ్‌సైట్‌ను పరిశీలించాలని సూచించారు. సెప్టెంబరు రెండో తేదీన పారామెడికల్ కోర్సు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.

సంక్షేమమే సంకల్పంగా...

- జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి
- పరిశ్రమలను ఏర్పాటు చేసి వలసలను నివారిస్తాం
- పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం
- ఐటిడిఎ ఏర్పాటు చేస్తాం
- 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి, అర్బన్

సంక్షేమమే సంకల్పంగా వంద, ఏడాది కాలం లక్ష్యాలను నిర్దేశించుకుని జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పనిచేస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్ట్స్ కళాశాల మైదానంలో గురువారం నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన పెరేడ్‌లో సాయుధ దళాలు, పోలీసులు, ఎన్‌సిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్ నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ప్రభుత్వ శాఖల ప్రగతిని సూచించే శకటాలను తిలకించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలలకు చెందిన చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. అనంతరం జిల్లా ప్రగతి కోసం చేపట్టనున్న కార్యక్రమాలు, లక్ష్యాలను వివరించారు. జిల్లాలో సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులకు డిమాండ్‌తో పాటు ఎగుమతి అవకాశాలున్న నేపథ్యంలో ప్రోత్సాహానికి అవసరమైన సాంకేతికత, శిక్షణలను రైతులకు అందిస్తామని చెప్పారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి 8,851 మందికి సాగు హక్కు పత్రాలను అందించామని చెప్పారు. కౌలు కార్డుల జారీకి గత వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేసి వారికి మేలు చేసే కొత్త చట్టం తీసుకు రావాలని నిర్ణయించామన్నారు.

త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

నదుల అనుసంధానానికి శ్రీకారం

జిల్లాలో సాగునీటి వనరులు పుష్కలంగా ఉన్నా వాటిని వినియోగించుకోవడంలో కొంత వైఫల్యం చెందామని చెప్పారు. వంశధార స్టేజ్-2 ఫేజ్-2 పనులను 2025 జూన్ నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వంశధార, నాగావళి నదుల అనుసంధానం పనులు పూర్తి చేయడంతో పాటు వంశధార, బాహుదా నదులను అనుసంధానం చేసే పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. ఆఫ్‌షోర్ రిజర్వాయర్ పనులను 2025 నాటికి పూర్తి చేసి 24,500 ఎకరాలకు సాగునీరందిస్తామని చెప్పారు. జిల్లాల్లో వలసల నివారణకు పరిశ్రమలను తీసుకురావాల్సిన అవసరముందని, అందులో భాగంగా పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని సంకల్పించామన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు పెద్దఎత్తున ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. యువతకు ఉపాధి కల్పిస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందని అభిప్రాయపడ్డారు. జీడిపప్పు ప్రాసెసింగ్ యూనిట్లకు డిమాండ్ ఉన్న నేపథ్యంలో 60.84 సెంట్లలో పారిశ్రామిక పార్కును ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

గౌరవ వందనం స్వీకరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తాం

సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఎస్‌సిలకు అనేక పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం రద్దు చేసిన పథకాలను పునరుద్ధరిస్తామన్నారు. ఎస్‌సి యువత స్వయం ఉపాధి కోసం రుణాలను మంజూరు చేస్తామని తెలిపారు.

జిల్లాలో ఐటిడిఎ ఏర్పాటు చేస్తాం

గిరిజన సంక్షేమానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. జిల్లాల పునర్విభజనతో సీతంపేట ఐటిడిఎ పార్వతీపురం మన్యం జిల్లాకు తరలివెళ్లిన నేపథ్యంలో ఇక్కడ కొత్త ఐటిడిఎ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. దాన్ని త్వరలోనే నెరవేరుస్తామని చెప్పారు.

రిజర్వేషన్లను 34 శాతానికి పెంచుతాం

స్థానిక సంస్థల ఎన్నికల్లో గత ప్రభుత్వం బిసిలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్‌ను 24 శాతానికి తగ్గించిందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం దాన్ని 34 శాతానికి పెంచుతుందని చెప్పారు. బిసిల ఆర్థికాభివృద్ధికి జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థిక అభివృద్ధి సంస్థ ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలను అందిస్తామని చెప్పారు.

పోర్టు ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు

భావనపాడు పోర్టుకు సంబంధించి నిర్వాసితులకు కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని పరిష్కరించి త్వరితగతిన పూర్తి చేస్తామని చెప్పారు. పోర్టు నిర్మాణం జరిగితే పోర్టు ఆధారిత పరిశ్రమలు వస్తాయని, యువతకు ఉపాధి కలుగుతుందని తెలిపారు. భోగాపురం నుంచి భావనపాడు వరకు ఆరు లైన్ల రహదారి నిర్మించనున్నామని వెల్లడించారు.

రేషన్ దుకాణాల ద్వారానే సరుకులు

రేషన్ దుకాణాల ద్వారానే ఇక నుంచి నిత్యావసర సరుకులను పంపిణీ చేయనున్నామని తెలిపారు. కొత్తగా మరిన్ని దుకాణాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. బియ్యంతో పాటు మంచినూనె, పప్పు, పంచదార వంటి సరుకులు అందిస్తామన్నారు.

పిపిపి పద్ధతిలో రోడ్ల అభివృద్ధి

జిల్లాలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని, తక్షణమే వాటికి మరమ్మతులు చేపట్టేందుకు రూ.11.14 కోట్లతో చేపడతామని చెప్పారు. జిల్లాలోని కొన్ని జాతీయ రహదారులను పిపిపి పద్ధతిలో జాతీయ రహదారుల ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. శ్రీకాకుళం - ఆమదాలవలస రహదారి పనులకు గత ప్రభుత్వం సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో పనులు నిలిచి పోయాయని, రహదారిని శరవేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ద్వితీయ బహుమతి పొందిన గార కెజిబివి విద్యార్థుల నృత్య ప్రదర్శన

ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం

టిడిపి ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఇళ్లకు బకాయి పడిన బిల్లులను త్వరలో డబ్బులు చెల్లిస్తామన్నారు. ఇందుకు సంబంధించి లబ్ధిదారుల వివరాలను సేకరించాలని అధికారులకు చెప్పామని వెల్లడించారు. టిడిపి ప్రభుత్వం గతంలో అర్బన్ ప్రాంతాల్లో ఇళ్లు నిర్మించినా వాటిని వైసిపి ప్రభుత్వం లబ్ధిదారులకు అందించలేదన్నారు. మరమ్మతులు ఏమైనా ఉంటే వాటిని పూర్తి చేసి అందిస్తామని చెప్పారు.

భూగర్భ వనురులు కీలకం

జిల్లా అభివృద్ధికి భూగర్భ వనురులు కీలమని చెప్పారు. టెక్కలి, నరసన్నపేట నియోజకవర్గాల్లో గ్రానైట్ విరివిగా లభ్యమవుతోందని దీంతోపాటు బ్లూ గ్రానైట్‌కు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ప్రభుత్వం ఉచితంగానే ఇసుక సరఫరా చేస్తోందని, ఎవరైనా లంచాలు తీసుకున్నా, ఇబ్బందులు పెట్టినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

స్టాల్స్ పరిశీలన

ప్రాంగణంలో ప్రభుత్వ శాఖల ఆధ్వర్యాన ప్రజలకు అందిస్తున్న పథకాలు, జిల్లాలో ప్రాధాన్యతలకు అనుగుణంగా స్టాల్స్ ఏర్పాటు చేశారు. వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య, సమగ్ర శిక్ష, ఉద్యాన శాఖ, గిరిజన సహకార సంస్థ, అగ్నిమాపక, డిఆర్‌డిఎ, ఎపిఎంఐపి, ఐసిడిఎస్, వైద్యారోగ్యశాఖ, ఎస్‌సి కార్పొరేషన్, చేనేత జౌళి, అటవీ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్‌పి కె.వి మహేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఎమ్మెల్యే గొండు శంకర్, పలు ప్రభుత్వ శాఖల అధికారులు సందర్శించారు.

ఆకట్టుకున్న శకటాలు

ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతిబింబిస్తూ పౌరసరఫరాలు, గృహనిర్మాణ, విద్యా శాఖ (సమగ్ర శిక్ష), వ్యవసాయ, డిఆర్‌డిఎ, జలవనరుల, వైద్యారోగ్య, ఆరోగ్యశ్రీ, గ్రామీణనీటి సరఫరా విభాగం, శానిటేషన్, మున్సిపాల్టీ, స్త్రీశిశు సంక్షేమ, అగ్నిమాపక శాఖలు శకటాలను ప్రదర్శించారు. శకటాల ప్రదర్శనలో ఐసిడిఎస్ ప్రథమ, వ్యవసాయ శాఖ ద్వితీయ, పౌరసరఫరాల శాఖ తృతీయ స్థానం దక్కించుకున్నాయి.

ప్రథమ బహుమతి పొందిన ఐసిడిఎస్ శకటం

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆహూతులను అలరించాయి. దేశభక్తిని ప్రతిబింబించేలా చిన్నారులు పలు ప్రదర్శనలు ఇచ్చారు. ఆర్‌సిఎం లయోలా విద్యార్థులు బాలలం మేము ప్రదర్శన, సాయి విద్యామందిర్ విద్యార్థులు 'జయహో జయహో భారత్', టిపిఎం స్కూల్ విద్యార్థులు సిక్కోలు వైభవం నృత్యరూపకం, న్యూసెంట్రల్ స్కూల్ విద్యార్థులు వందేమాతరం, గార కెజిబివి విద్యార్థులు 'ఎలుగెత్తి పాడరా వందేమాతరం', గిరిజన బాలికల పోస్ట్‌మెట్రిక్ హాస్టల్ విద్యార్థుల థింసా నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో న్యూ సెంట్రల్ స్కూల్‌కి ప్రథమ, గార కెజిబివి ద్వితీయ, గిరిజన సంక్షేమ వసతిగృహం బాలికలకు తృతీయ స్థానం దక్కించుకున్నారు.

ప్రథమ బహుమతి పొందిన న్యూసెంట్రల్ స్కూల్ విద్యార్థుల నృత్య ప్రదర్శన

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అత్యుత్తమ సేవలు అందించిన పలు ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు 224 మందికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రశంసాపత్రాలను అందజేశారు.

జి.స్పందన, జిఎల్‌ఐ శ్రీనివాసరావు, బి.శాంతిశ్రీ, కె.శ్రీధర్

కె.కిషోర్, ఎం.రమేష్, వై.ప్రహర్షిణి, మణికంఠ

డిఎంహెచ్ఒ మీనాక్షికి ప్రశంసాపత్రం అందజేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

డి.రామకృష్ణ, డిఎస్‌వి శ్రీనివాసరావు, జి.వేణుగోపాలరావు, జి.కోదండరావు, భానుచందర్, రాజారావు, వై.ఉమామహేశ్వరరావు, డి.అనురాధ, టి.సూర్యనారాయణ

బి.మల్లేశ్వరరావు, అనూష, లక్ష్మణరావు, ఆర్.సూరిబాబు, యు.రామారావు, బి.గోవిందరావు, ఎ.వెంకటేశ్వరరావు, పి.అనిల్, ఎస్.మురళి, ఆర్.అప్పలరాజు

ఎన్.చంద్రారెడ్డి, ఎస్.లక్ష్మి, డి.వి.వి.సతీష్, సత్యారావు, ఎస్.వి.రమణ, నిహారిక, రాజశేఖర్, శ్రీనివాసరావు, ఎం.జగదాంబ, పి.సన్యాసిరావు



గోవిందపట్నాయక్, ధనంజయరావు, బి.శేఖరరావు, పూర్ణమ్మ, జి.సతీష్, జ్యోత్స్న, బి.ప్రదీప్‌కుమార్, కె.రామారావు, లక్ష్మణరావు, దివాకరనాయుడు

ఎన్.విజయ్‌కుమార్, దాసరి కోటయ్య, టి.వి.వి.ఎం రాజు, పి.కె ప్రవీణ్‌కుమార్, టి.అప్పారావు, ఎన్.వి.రవిప్రసాద్, ఎం.ప్రభాకరరావు, కూన రాధాకృష్ణ, విజయ్‌కుమార్, ఉమామహేష్

ఈశ్వరరావు, తరుణ్‌కుమార్, పి.పూజిత, జైపాల్, స్వప్నవాహిని, ఆర్.హరిత, బి.లక్ష్మి, ప్రియాంక, అశోక్‌కుమార్, యు.శివ

పి.మాధవరావు, ఎల్.అప్పారావు, అశోక్‌సాహు, శ్రావణ్‌కుమార్, సత్య ప్రసాద్, రాజు, మహమ్మద్ సిరాజ్, కిరణ్‌కుమార్, ఆర్.జైభీమ్, సిహెచ్.భీమారావు

నేడు అన్న క్యాంటీన్లు ప్రారంభం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

నగరంలోని ఏడురోడ్ల జంక్షన్, పాతబస్టాండ్ కూడలిలోని అన్న క్యాంటీన్లను శుక్రవారం ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. నగరంలోని అన్న క్యాంటీన్లను మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 11 గంటలకు అన్న క్యాంటీన్లను వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రారంభిస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుందని, పేదోడికి పట్టెడన్నం పెట్టే అన్న క్యాంటీన్లను ప్రారంభిస్తుండడం శుభపరిణామమని చెప్పారు. గతంలో తెలుగుదేశం హయాంలో అన్న క్యాంటీన్ల ద్వారా నిత్యం నగర పరిధిలో వేలాది మంది తమ కడుపు నింపుకునే వారని అన్నారు. కేవలం రూ.5కే ఆహారాన్ని పెట్టేవారని తెలిపారు. జగన్ ప్రభుత్వం వీటిని పక్కన పెట్టడంతో శిథిలావస్థకు చేరుకున్నాయని చెప్పారు. అన్న క్యాంటీన్లు రద్దు చేసినా, తన ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా 584 రోజుల పాటు ఆహారం అందజేసినట్లు తెలిపారు. ఎండలు మండుతున్నా, వర్షం వచ్చినా, పండగలు వచ్చినా ఏనాడూ అన్న క్యాంటీన్‌ను ఆపకుండా ప్రతిరోజూ పేదవాడి ఆకలి తీర్చామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అన్న క్యాంటీన్లకు పూర్వ వైభవం వచ్చిందని తెలిపారు. అన్న క్యాంటీన్ల ప్రారంభ కార్యక్రమంలో కూటమి శ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

అన్న క్యాంటీన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శంకర్

ఎన్నాళ్లీ నరక ప్రయాణం

ప్రజాశక్తి - సరుబుజ్జిలి

మండల కేంద్రం సమీపంలోని ప్రధాన రహదారిపై నిత్యం నరక ప్రయాణం సాగిస్తున్న వాహనదారులకు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి విముక్తి కలిగించాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు. అలికాం - బత్తిలి ప్రధాన రహదారిపై సరుబుజ్జిలి పోలీస్‌స్టేషన్ నుంచి ఆర్‌టిసి బస్ స్టేషన్ వరకు ఉన్న ఈ రహదారిలో భారీ గుంతలు ఏర్పడి వాహనదారులు నరకయాతన పడుతూ రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా ఆర్‌టిసి బస్ స్టేషన్ వద్ద ప్రధాన రహదారిపై ఉన్న కల్వర్టు కుంగిపోవడంతో పెద్ద గుంత ఏర్పడి చెరువును తలపించే విధంగా తయారయ్యి రోజు నీటిలో ప్రయాణం చేయడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. మంగళవారం కల్వర్టు కుంగిన ప్రాంతంలో ఒక కారు గుంతలో దిగి బలంగా రోడ్డును గుద్దడంతో కారు ముందు భాగం మొత్తం పూర్తిగా నుజ్జునుజ్జయింది. అలాగే ద్విచక్ర వాహనంపై వెనుక భాగాన కూర్చున్న పలువురు మహిళలు ఈ గుంతలో ప్రయాణం చేసేటప్పుడు అదుపు తప్పి మహిళలు మురుగు నీటిలో పడిన సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి.

భారీ ప్రమాదాలు జరగకముందే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే ఈ రహదారిపై ఏర్పడిన భారీ గుంతలకు తాత్కాలిక మరమ్మతులు చేయించే విధంగా చర్యలు చేపట్టి ఎబి రహదారిలో నిత్యం రాకపోకలు సాగిస్తున్న వాహనదారులకు ఊరట కలిగించాలని పలువురు ముక్త కంఠంతో కోరుతున్నారు.

అవస్థలు పడుతున్న వాహనదారులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్
విజయవాడ

ఎం.ఎ.నెం. 28/2024

బిట్వీన్:
LIC ఆఫ్ ఇండియా నరసన్నపేట బ్రాంచ్,
దాని బ్రాంచ్ మేనేజర్, నరసన్నపేట,
శ్రీకాకుళం జిల్లా ... పిటిషనర్ / అప్పిలెంట్ / ఆపోజిట్ పార్టీ

మరియు

అంధవరపు భాగ్యలక్ష్మీ, W/o. అంధవరపు కామేశ్వరరావు,
R/o. ఫ్లాట్ నెం.4, ప్రశాంతినగర్ కాలని, శ్రీకాకుళం జిల్లా ... రెస్పాండెంట్/కంప్లైనెంట్

అంధవరపు భాగ్యలక్ష్మీ, W/o. అంధవరపు కామేశ్వరరావు,
R/o. ఫ్లాట్ నెం.4, ప్రశాంతినగర్ కాలని, శ్రీకాకుళం జిల్లా

పైన నెంబర్ అప్పిలులో పై రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తమై ది:23-09-2024 న వాయిదా అయివున్నది సదరు వాయిదా రోజున మీరు స్వయంగా గానీ, వకీలుగారి ద్వారా గాని పై కమీషన్ వారి ఎదుట ఉదయం గం॥ 10-30 ని॥లకు హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచుకొనగలరు, లేనిచో మీ పై వ్యతిరేకంగా తీర్మానించబడును.
(శ్రీ కమీషన్ వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా: 23-09-2024

జాగర్లమూడి వెంకటేశ్వర ప్రసాద్
అప్పిలెంట్ తరపు అడ్వకేట్
విజయవాడ
సెల్: 9440696216

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్
విజయవాడ

ఎం.ఎ.నెం. 29/2024

బిట్వీన్:
1. LIC ఆఫ్ ఇండియా, దాని సీనియర్ డివిజనల్ మేనేజర్, జీవిత భీమా రోడ్, ఆర్‌టిసి కాంప్లెక్స్, విశాఖపట్నం.
2. LIC ఆఫ్ ఇండియా, బ్రాంచ్ మేనేజర్ ద్వారా ప్రతినిధి ఉమెన్స్ కాలేజి రోడ్, శ్రీకాకుళం ... పిటిషనర్ / అప్పిలెంట్ / ఆపోజిట్ పార్టీ

మరియు

1. సోమంచి వెంకట రమణ మూర్తి, S/o. లేట్ వాసుదేవరరావు, R/o. ఫ్లాట్ నెం.95, P.N కాలనీ, శ్రీకాకుళం. ... రెస్పాండెంట్/కంప్లైనెంట్
2. సోమంచి వెంకట రమణ మూర్తి, S/o. లేట్ వాసుదేవరరావు, R/o. ఫ్లాట్ నెం.95, P.N కాలనీ, శ్రీకాకుళం.

పైన నెంబర్ అప్పిలులో పై రెస్పాండెంటుకు నోటీసు నిమిత్తమై ది:23-09-2024 న వాయిదా అయివున్నది సదరు వాయిదా రోజున మీరు స్వయంగా గానీ, వకీలుగారి ద్వారా గాని పై కమీషన్ వారి ఎదుట ఉదయం గం॥ 10-30 ని॥లకు హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపరచుకొనగలరు, లేనిచో మీ పై వ్యతిరేకంగా తీర్మానించబడును.
(శ్రీ కమీషన్ వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా: 23-09-2024

జాగర్లమూడి వెంకటేశ్వర ప్రసాద్
అప్పిలెంట్ తరపు అడ్వకేట్
విజయవాడ
సెల్: 9440696216

జాతీయ జెండాను ఎగురవేస్తున్న కృష్ణమూర్తి

శ్రీకాకుళం అర్బన్ : ర్యాలీలో పాల్గొన్న మంత్రి అచ్చెన్నాయుడు, కలెక్టర్ తదితరులు

కొత్తూరు : జెండా ఎగురవేస్తున్న ఎంపిపి సావిత్రి

ఆమదాలవలస : పతాకానికి సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే రవికుమార్

పలాస : జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

'ప్రజాశక్తి' కార్యాలయంలో...

ఎచ్చెర్ల : మండలంలోని కుశాలపురం పంచాయతీ పరిధి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని ప్రజాశక్తి శ్రీకాకుళం ఎడిషన్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిఐటియు సీనియర్ నాయకులు భవిరి కృష్ణమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. యాడ్స్ ఇన్‌ఛార్జి బి.బుజ్జిబాబు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మేనేజర్ పి.కామినాయుడు, సమన్వయ కమిటీ సభ్యులు ఎ.సోమశేఖర్, జి.లక్ష్మణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్ : మాట్లాడుతున్న చైర్‌పర్సన్ విజయ

శ్రీకాకుళం : జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎస్పి మహేశ్వర్ రెడ్డి

ఇచ్ఛాపురం : జెండాను ఆవిష్కరిస్తున్న రాజ్యలక్ష్మి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లా కేంద్రమైన శ్రీకాకుళంలో ప్రభుత్వం తరపున వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జాతీయ పతాకాన్ని ఎగుర వేసి గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కలెక్టరేట్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద చైర్‌పర్సన్ పిరియా విజయ, జిల్లా కోర్టులో ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఎగుర వేసి వేడుకలను జరుపుకున్నారు. టిడిపి కార్యాలయం వద్ద పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ, ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు జెండాను ఎగుర వేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కాకినాడ ఆదిత్యలో

అరసవల్లి జంక్షన్‌లో ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల డైరెక్టర్ బివిఎస్ చక్రవర్తి జాతీయ జెండాను ఎగురవేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె వేణుగోపాల, ఎన్ఎస్ఎస్ పిఒ శ్రీనివాసరావు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

జాయ్ కిడ్స్

జాయ్‌కిడ్స్ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్‌లో విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ జామి శ్రవంతి కిరణ్ జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. చిన్నారులు గాంధీ, నెహ్రూ, భగత్‌సింగ్, అంబేద్కర్, సుభాష్ చంద్రబోస్, ఝాన్సీ లక్ష్మీబాయి, సరోజిని నాయుడు వంటి వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

లయన్స్ క్లబ్ సెంట్రల్‌లో

లయన్స్‌క్లబ్ సెంట్రల్ కార్యాలయంలో డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో మెంబర్ నటుకుల మోహన్, జోన్ చైర్మన్ పొన్నాడ రవికుమార్, డా.బాడాన దేవభూషణరావు, ట్రెజరర్ జోగి భారతి పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ ఆఫ్ హార్వెస్ట్ ఆధ్వర్యాన

లయన్స్ క్లబ్ ఆఫ్ హార్వెస్ట్ ఆధ్వర్యాన జరిగిన వేడుకల్లో జోనల్ చైర్మన్ కరణం శోభారాణి హాజరై జెండాను ఎగుర వేశారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు హారిక ప్రసాద్, అధ్యక్షులు జగన్నాథ నాయుడు పాల్గొన్నారు.

రవీంద్ర భారతి స్కూల్లో

స్థానిక మండలవీధిలో రవీంద్రభారతి పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డా.బొడ్డేపల్లి.సురేష్, నార్త్ ఆంధ్ర జోనల్ ఇన్‌ఛార్జి ఎన్.వెంకటేష్, పాఠశాల ప్రిన్సిపల్ ఘోరచంద్ పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కార్యదర్శి బి.కుమార్ రాజా జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

జామియా మసీదులో

జిటి రోడ్డులో ఉన్న జామియామసీదులో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొంక్యన వేణుగోపాల్ హాజరై పతాకాన్ని ఎగుర వేశారు. స్వాతంత్ర్య దినోత్స వేడుకలు మసీదు వద్ద జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా బిసి సంఘాల అధ్యక్షులు హాజీ అమీరుల్లా బేగ్, జిల్లా ఖాజి అబ్దుల్ వహాబ్, మసీదు అధ్యక్షులు మాహిబుల్లా ఖాన్, ఉపాధ్యక్షులు హాజీ భాయ్యా, మసీదు కమిటి సెక్రటరీ అక్బర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా గాంధీ పాఠశాలలో

మండలంలోని కస్తూరిభా గాంధీ పాఠశాలలో స్వాతిశంకర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సింగుపురం సర్పంచ్ గొండు ఆదిత్యనాయుడు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ ఆధ్వర్యాన

ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ కార్యాలయంలో చైర్మన్ పి.జగన్మోహనరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రెజరర్ కె.దుర్గా శ్రీనివాస్, సెక్రటరీ బలివాడ మల్లేశ్వరరావు, వైకుంఠరావు, నిక్కు హరి సత్యన్నారాయణ, కళ్యాణ్ పాల్గొన్నారు.

నగరంలోని 80 అడుగుల రోడ్‌లో జాతీయ జెండా చేతపట్టి తిరంగ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో వ్యవసాయశాఖామంత్రి అచ్చెన్నాయుడుతో పాటు కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎమ్మెల్యే గొండు శంకర్, టిడిపి జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ పాల్గొన్నారు. అరసవల్లి కూడలి నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.

శ్రీకాకుళం: 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకను పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి డా జి.ప్రేమ కాజల్, డిఎస్‌పి ఎల్. శేషాద్రి, పరిపాలనాధికారి సిహెచ్ గోపినాథ్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లావేరు: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మురపాకలోని కెజిబివి పాఠశాలలో ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు జెండాను ఎగురవేశారు. పలువురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపిపి లుట్ట అమ్మాజమ్మ, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎన్ని జోగారావు, పోలీసుస్టేషన్ వద్ద ఎస్ఐ స్వామినాయుడు, జెడ్‌పి పాఠశాల వద్ద ఎస్ఎంసి చైర్మన్ లంకలపల్లి రాంబాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ స్వర్ణలత జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు ముప్పిడి సురేష్, మాజీ ఎంఎంసి చైర్మన్ తోటయ్యదొర, అధికారులు పాల్గొన్నారు.

రణస్థలం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు జెండా ఎగురవేశారు. మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగరవేశారు. విద్యార్థులకు నిర్వహించిన ఆటల, పాటల పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

ఆమదాలవలస: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కూన రవికుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగే జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జి ఎస్.మణి, తహశీల్దార్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఎస్.రాంబాబు, ఎంపిడిఒ కార్యాలయంలో జెడ్‌పిటిసి బెండి గోవిందరావు, పోలీస్ స్టేషన్ వద్ద సిఐ వాయునందన్ యాదవ్, జనసేన కార్యాలయంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహనరావు, మెట్టక్కివలస ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎంసి చైర్మెన్ నాగళ్ల మురళీధర్ యాదవ్, శ్రీనివాసచార్యులపేట సచివాలయం వద్ద సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి, సెక్రటరీ బగాది నాగరాజు, లక్ష్మీనగర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో బోయిన సునీత, గుడ్ల దుర్గా ప్రసాద్ తదితరులు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

బూర్జ: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కర్నెన దీప పతాకాన్ని ఎగరవేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని పాఠశాల వద్ద జాతీయ జెండాను ఎగరవేశారు.

పొందూరు: పొందూరు ఫస్ట్‌క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి బి.జోత్స్న, తహశీల్దార్ కార్యాలయంలో సిఎస్‌డిటి వెంకటేష్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కిల్లి ఉషారాణి, పిఎసిఎస్‌లో ప్రత్యేకాధికారి ఎం.శ్రీనివాసరావు, ఎఫ్‌కెకె సంఘంలో అధ్యక్షుడు జి.కామేశ్వరప్రసాద్, ఎపి మోడల్ స్కూల్‌లో ఎస్ఎంసి చైర్మన్ వి.అరుణకుమారి, లోలుగు కెజిబివిలో ఎస్ఎంసి చైర్మన్ కిరణ్‌కుమారి, మేజర్ పంచాయతీలో సర్పంచ్ రేగిడి లక్ష్మీలు జెండాను ఎగురవేశారు. అలాగే పలు ప్రభుత్వ కార్యాలయాల్లోను, గ్రామాల్లో జెండాను ఎగురవేసి ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: మండలం కేశవరావు పేటలో సచివాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద సర్పంచ్ పైడి భాస్కరరావు, ఎంపిటిసి సూర జగదీశ్వరరావు, మాజీ సర్పంచ్ పొందూరు భీమారావు, నాయకులు కొత్తకోట సూర్యారావుతో పాటు స్కూల్ కమిటీ చైర్మన్ అన్నపు లక్ష్మీనారాయణ జాతీయజెండా ఎగురవేశారు. కార్యక్రమంలో బొడ్డేపల్లి వెంకటరావు 350 మంది విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లు, అట్టలు అందజేశారు.

సరుబుజ్జిలి: మండలంలోని పురుషోత్తపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జనసేన మండల అధ్యక్షుడు పైడి మురళీమోహన్ పాల్గొన్నారు. విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కిల్లి లక్ష్మణరావు, ఉప సర్పంచ్ పైడి నరసింహ అప్పారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కవిటి: మువ్వన్నెల రెపరెపలతో వాడ వాడల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలం ప్రగడపుట్టుగ ప్రాథమిక పాఠశాల, కవిటి ప్రభుత్వ ఉన్నత, ఒడియా ఉన్నత పాఠశాల, తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన జండా వందన కార్యక్రమంలో ఎమ్మెల్యే బెందాళ అశోక్ పాల్గొన్నారు. కవిటి కళ్యాణి ఆంగ్ల పాఠశాల వద్ద జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి లోల్ల రాజేష్, ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి కడియాల పద్మ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ కె.రాములు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా బొరివంక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు శార్వాణి నాటక అకాడమీ తరుపున వంద ప్లేట్లు వితరణగా ఇచ్చారు.

విశ్రాంత డిఎస్‌పి ఔదార్యం

పవన్ కళ్యాణ్ ఆశయం మేరకు జనసేన నాయకుడు, విశ్రాంత డిఎస్‌సి ఎస్.వి.ప్రసాదరావు బట్టివానిపాలెం, చిన్నకర్రివానిపాలెం, జగతి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం రూ.15 వందల చొప్పున అందజేశారు. జగతి, ముత్యాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు రూ.10 వేలు చొప్పున, ఇద్దివానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.5వేలు చొప్పున పదో తరగతిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా అందించారు.

పోలాకి : మండలంలోని మబగాం జిల్లా పరిషత్ ఉన్నత, మండల ప్రాథమిక పాఠశాలల్లో, పంచాయతీ కార్యాలయం ఆవరణలో, నరసన్నపేట సామాజిక ఆస్పత్రి వద్ద ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ ఉషశ్రీ, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ఎం.సురేష్ కుమార్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ సత్యనారాయణ, వెలుగు కార్యాలయం వద్ద ఎపిఎం జి.రాజారావు, ప్రభుత్వాస్పత్రి వద్ద వైద్యులు శ్రీనాథ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

పలాస : తహశీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గౌతు శిరీష, ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఆర్‌డిఒ భరత్ నాయక్, తహశీల్దార్ కార్యాలయం వద్ద సత్యం, డిటి లక్ష్మీనారాయణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ టి.నాగేంద్ర కుమార్, కోర్టు ఆవరణలో ఇన్‌ఛార్జి జడ్జి పరేష్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

రణస్థలం రూరల్: మండలంలోని నడుకుదిటిపాలెంలో ఉన్న ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో స్కూల్ డైరెక్టర్ ఎన్. తేజబాబు ఆధ్వర్యాన ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆంధ్రా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.రామకృష్ణ, ప్రిన్సిపాల్ ఉర్మిళాదీక్షిత్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

పాతపట్నం : స్థానిక టిడిపి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మామిడి గోవిందరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పైల బాబ్జి, కలమట భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి ఆర్థికసాయం

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలోని పెద్దసీది, రొంపివలస, కొరసవాడ, రౌతులక్ష్మీపురం, పాతపట్నం గురుకుల పాఠశాల, ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలల అభివృద్ధికి ఎమ్మెల్యే మామిడి గోవిందరావు రూ.లక్ష ఆర్థికసాయం అందజేశారు. ఏటా పాఠశాలల అభివృద్ధికి ఆర్థికసాయం అందిస్తున్నట్లు తెలిపారు.

వజ్రపుకొత్తూరు : తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ పి.బాల, పోలీస్ స్టేషన్ వద్ద కాశీబుగ్గ రూరల్ సిఐ ఈశ్వరరావు, గోవిందపురం సచివాలయం వద్ద సర్పంచ్ పాలిన రమ్య, సైనూరులో అట్టాడ గోపి, డోకుల పాడు వడ్డీ సరిత, నగరంపల్లిలో దువ్వాడ మదుకేశ్వరరావు, ఉద్దణం గోపినాథపురంలో కర్నీ శ్రీను, అమల పాడులో దున్న రత్నం బాలరాజు, గరుడుభద్రలో గూడ గిరిజ, రాజంలో పుట్ట గీతారాని, కిడిసింగ్‌లో నర్తు లక్ష్మీనారాయణ, కొండవూరులో కొల్లి భాస్కరరావులు జెండాలను ఆవిష్కరించారు. కొమరల్తడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉద్దానం అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు తమాడ లక్ష్మణరావు పలకలు, పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. పాల్లాడ పాఠశాలకు మన ఊరు సేవా సమితి తరుపున రూ.30 వేలు విలువ చేసే ప్రింటర్, బీరువాను వితరణగా అందజేశారు.

మెళియాపుట్టి : తహశీల్దార్ కార్యాలయం తహశీల్దార్ ఎన్.హనుమంతరావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి రాణా ఈశ్వరమ్మ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ టి.రాజేష్, ఎంఆర్‌సి కార్యాలయం వద్ద ఎంఇఒలు ఎస్.దేవేంద్రరావు, ఎం.పద్మనాభరావులు పతాకావిష్కరణ చేశారు.

నరసన్నపేటలో ర్యాలీ

నరసన్నపేట : స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజాపు దమయంతి అధ్యక్షతన హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ముందుగా జాతీయ జెండాను సర్పంచ్ అడపా వెంకటరత్నం ఆవిష్కరించారు.

నందిగాం : తహశీల్దార్ కార్యాలయం వద్ద ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఎన్.భాగ్యలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి శ్రీరామ్మూర్తి, జిల్లా పరిషత్ హై స్కూల్ వద్ద పాఠశాల చైర్మన్ ఎస్. శ్యాంసుందర్రావు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ మహమ్మద్ అమీర్ ఆలీ, ప్రగతి స్కూల్ వద్ద డైరెక్టర్ డి.సుధాకర్, పెద్దతామరపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.గున్నయ్యలు జెండాను ఆవిష్కరించారు.

మందస : తహశీల్దార్ కార్యాలయం వద్ద డిటి ఎం.కృష్ణమూర్తి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి దానయ్య, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ అనిల్‌కుమార్‌లు పతావిష్కరణ చేశారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్‌పిటిసి సవర చంద్రమ్మ, ఎంపిడిఒ తిరుమలరావు, ఇఒపిఆర్‌డి రఘుపతిరావు, ఎంఇఒలు ఎం.లక్ష్మణరావు, భాస్కరరావు, ఎఒ రుశేశ్వరరావు, ఆర్ఐ చిన్నారావు, ఎపిఒ హరికృష్ణలు పాల్గొన్నారు. అలాగే కొత్తపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు బాలాజీపురానికి చెందిన సంకోయి శ్రీనివాస్, సుజాత దంపతులు రూ.పది వేలు విలువైన బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎస్.గణేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. భేతాళపురం ఎంపిపి స్కూల్ వద్ద సర్పంచ్ మామిడి సింహాద్రి, హెచ్‌ఎం గురుప్రసాద్‌లు, వైఎస్ఆర్ ఉద్యానవన యూనివర్సిటీ బోర్డ్ మెంబెర్ బత్తిని లక్ష్మణ్‌లు జెండాను ఆవిష్కరించారు. హర్ ఘర్ తిరంగాలో భాగంగా సెర్ప్ ఎపిఎం గొడబ ప్రసాదరావు ఆధ్వర్యాన మహిళా సంఘాల సభ్యులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విఒఎలు నాగమణి, శోభ, నీరజ, శారద తదితరులు పాల్గొన్నారు

టెక్కలి రూరల్ : ఐతమ్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో చైర్మన్ డాక్టర్ కొంచాడ సోమేశ్వరరావు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి ఆట్ల సరోజినమ్మ, పంచాయతీ కార్యాలయం వద్ద గొండెలి సుజాత, పోలీస్ సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ పైడయ్య, వంశధార ఇఇ కార్యాలయం వద్ద ఇఇ శేఖర్‌రావు, విద్యుత్ కార్యాలయం వద్ద ఇఇ జి.శంకరరావు, పశు సంవర్ధకశాఖ ఎడి కార్యాలయం వద్ద ఎడి జయరాజ్, వ్యవసాయ శాఖ ఎడి కార్యాలయం వద్ద ఎడి బుడుమూరు తిరుమలరావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ వి.కిరణ్‌కుమారి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

టెక్కలి : సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఆర్‌డిఒ సుదర్శనదొర, కోర్టు ఆవరణలో జడ్జి మళ్లా తేజచక్రవర్తి, తహశీల్దార్ కార్యాలయం వద్ద దిలీప్‌చక్రవర్తి, టిడిపి కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు బగాది శేషగిరి, జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఇన్‌ఛార్జి కణితి కిరణ్‌కుమార్, గ్రంథాలయం వద్ద గ్రంథాలయాధికారి బి.రూపావతి, ఐసిడిఎస్ కార్యాలయం వద్ద పిఒ శోబారాణి, అమ్మఒడి పాఠశాల వద్ద బరాటం శ్రీనివాసరావు, ఆదర్శ పాఠశాల వద్ద పి.సింహాచలం, అక్కవరం పాఠశాల వద్ద సర్పంచ్ పొట్నూరు భూలక్ష్మి, బొప్పాయిపురం పాఠశాల వద్ద సర్పంచ్ గుజ్జు మోహన్‌రెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు.

ఆలరించిన చిన్నారుల ప్రదర్శనలు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక ఓక్లాండ్ అంతర్జాతీయ పాఠశాల వద్ద వైద్యులు లక్ష్మణరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ మల్లా మధులత ఆధ్వర్యాన నిర్వహించిన చిన్నారుల నృత్య ప్రదర్శన అందరినీ అలరించాయి. రవీంద్రభారతి పాఠశాల వద్ద వైద్యులు శీపాన శ్రీనుబాబు, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మజ జెండాను ఎగురవేశారు.

ఇచ్ఛాపురం : మున్సిపల్ గాంధీ పార్కులో చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, తహశీల్దార్ కార్యాలయం వద్ద డిటి శ్రీహరి, ఆటో యూనియన్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ వద్ద పట్టణ ఎస్ఐ సత్యనారాయణ, రూరల్ స్టేషన్ వద్ద ఎస్ఐ లక్ష్మణరావు, ఎంఆర్‌సి వద్ద ఎంఇఒ అప్పారావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి బోర పుష్ప, కోర్టు ఆవరణలో జడ్జి పరేష్‌కుమార్, శాంతినికేతన్ పాఠశాల వద్ద చైర్మన్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి, స్వర్ణభారతి విద్యా సంస్థల వద్ద చైర్మన్ చాట్ల తులసీదాసురెడ్డిలు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

కవిటి : జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అశోక్

పోలాకి : జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

రణస్థలం రూరల్ : విద్యార్థులతో ఎమ్మెల్యే ఈశ్వరరావు

పొందూరు : కోర్టు ఆవరణలో జెండాను ఎగురవేస్తున్న జడ్జి జోత్స్న

సరుబుజ్జిలి : విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న మురళీమోహన్

కోటబొమ్మాళి : మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి రోణంకి ఉమామహేశ్వరరావు, జెడ్‌పిటిసి దుబ్బ వెంకటరావు, ఎంఆర్‌సి వద్ద ఎంఇఒ ఎస్.ఎల్.వి.ప్రతాప్, కోర్టు ఆవరణలో జడ్జి ప్రసన్నలత, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ వి.అప్పలరాజు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ షేక్‌మహ్మద్ అలీ, టిడిపి కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు బోయిన రమేష్ జాతీయ జెండాలను ఎగురవేశారు. శారదగోవిందరాజులు బోయిన జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. హర్‌ఘర్ తిరంగలో భాగంగా స్థానిక రైతు బజారు నుంచి కొత్తపేట వరకు మండలం చీపుర్లపాడు పంచాయతీ పరిధిలో అదిత్య ప్రయివేటు పాఠశాల విద్యార్థులు 50 అడుగుల పతాకంతో ర్యాలీ నిర్వహించారు.

నరసన్నపేట : స్థానిక రవీంద్ర భారతి పాఠశాల నార్త్ ఆంధ్రా జోనల్ ఇన్‌ఛార్జి ఎన్.వెంకటేష్, ప్రిన్సిపాల్ ధర్మాన వాసుదేవరావు జెండాను ఎగురవేశారు.

సోంపేట : తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార బి.అప్పలస్వామి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఒ బి.వెంకటరమణ, సిఐ కార్యాలయం వద్ద సిఐ బి.మంగరాజు, కోర్టు ఆవరణలో జడ్జి పి.భాస్కరరావు, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎస్.తులసీరావు, బార్ అధ్యక్షుడు సర్వేశ్వరరావు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నగిరి ప్రభావతమ్మ, కొర్లం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ ప్రతినిధి రాంబుడ్డి గణపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

కొత్తూరు : ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఎంపిపి సవర సావిత్రి, కోర్టు ఆవరణలో జడ్జి కె.మణి, ప్రభుత్వ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ బండారుసత్యనారాయణ, ఉన్నత పాఠశాల వద్ద విద్యా కమిటీ చైర్‌పర్సన్ కళావతిలు జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ ఎంపిపి లోతుగెడ్డ తులసీవరప్రసాదరావు, ఎఒ బి.రాంబాబు, ఎంఇఒ గోవిందరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.అప్పారావులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఎగరని జెండా

ప్రజాశక్తి- బూర్జ

దేశంలో అన్ని రాష్ట్రాలు, అన్ని ప్రాంతాల్లో, అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వద్ద పాఠశాల వద్ద స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే మండల కేంద్రంలో కొన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండా రెపరెపలాడలేదు. మండల కేంద్రంలోని ఐకెపి, పశుసంవర్ధక శాఖ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఎంఆర్‌సి, వ్యవసాయశాఖ, గృహనిర్మాణ శాఖ, ఎన్ఆర్ఇజిఎస్, గ్రంథాలయం తదితర కొన్ని కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య వేడుకలు కనిపించకపోవడం స్థానికులను ఆశ్చర్యానికి గురిచేసింది. జెండా వందనం జరుపుకోకపోవడానికి కారణమేమిటో అర్థం కావడం లేదని విమర్శలు గుప్పిస్తున్నారు.

ప్రభుత్వ కార్యాలయం ముందు ఎగరని జెండా

ప్రశంసాపత్రం అందుకుంటున్న వెంకటేష్

ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రం

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణానికి చెందిన ఎస్ఎస్‌టి స్వచ్ఛంద సంస్థకు చెందిన సెంట్రల్ ఫైనాన్స్ లిటరసీ చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను) యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ ఎమ్.వెంకట్ తిలక్ చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. గురువారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని యూనియన్ బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో ఈ ప్రశంసాపత్రాన్ని ఆయనకు అందజేశారు. సైబర్ నేరాలపై ఆమదాలవలస మున్సిపాలిటీ మండలం సరుబుజ్జిలి, ఎల్ఎన్ పేట మండలాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించినందుకు ఈ ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఈ ప్రశంసాపత్రం లభించడం తనకెంతో ఆనందంగా ఉందని అలాగే మరింత బాధ్యతను తనపై పెంచిందన్నారు. మరింత విస్తృతంగా సైబర్ మోసాలు, పొదుపు ప్రాధాన్యత తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించి తన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎం.సూర్య కిరణ్, సిఎఫ్ఎల్ కో-ఆర్డినేటర్ ఎం. హరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- పలాస

కాశీబుగ్గ బస్టాండు వద్ద విద్యుత్ స్తంభంపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని భావించి దానిపైకి ఎక్కి విద్యుదాఘాతానికి గురై గుర్తు తెలియని యువకుడు (30) గురువారం మృతి చెందారు. స్వాతంత్ర దినోత్సం వేడుకలు సందర్భంగా ఈ సంఘటన జరగడం స్థానికులు విచారం వ్యక్తం చేసారు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... ఉదయం 9 గంటల ప్రాంతంలో ఓ యువకుడు చేతితో జాతీయ పతాకాన్ని పట్టుకొని బస్టాండు ఆవరణలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఎక్కాడు. అంతా బస్టాండు భవనంపై జెండా ఎగురవేస్తున్నాడని భావించారు. అనంతరం ఆయన విద్యుత్ వైర్లు ఉన్న ప్రాంతానికి జెండా జిందాబాద్ అంటు నినాదాలు చేస్తూ... ఎక్కి విద్యుదాఘాతానికి గురై అక్కడ నుంచి కింద పడిపోయాడు. ఆయన కుడిచేయి విద్యుదాఘాతానికి సగం వరకూ కాలిపోయింది. కింద పడిపోవడంతో తలపై తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి పలాస విద్యుత్‌శాఖ అధికారులు చేరుకొని మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కాశీబుగ్గ ఎస్ఐ పారినాయుడు కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు రెండు రోజులుగా ఆ ప్రాంతంలో ప్లాస్టిక్ కవర్లు సేకరించేవాడని స్థానికులు చెబుతున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

బస్సు ఢీకొని మృతి చెందిన రాము

బస్సు ఢీకొని జవాను మృతి

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని దివంజిపేట జంక్షన్ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బస్సు ఢీకొని పేడాడ రాము (35) అనే యువకుడు మృతి చెందినట్లు ఎస్ఐ కె. వెంకటేష్ తెలిపారు. ఎస్ఐ అందించిన వివరాల మేరకు కొత్తూరు మండలం కలిగాంకు చెందిన రాము సిఐఎస్ఎఫ్ జవానుగా విశాఖపట్నంలో విధులు నిర్వహిస్తున్నాడు. స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై ఆమదాలవలస వైపు నుంచి వెళ్తున్న రామును హిరమండలం వైపు నుంచి వస్తున్న ఆర్‌టిసి బస్సు వంశధార కుడి ప్రధాన కాలువపై ఉన్న వంతెన మలుపు వద్ద ఢీకొట్టింది. ద్విచక్ర వాహనంపై వస్తున్న మృతుడు హెల్మెట్ ధరించినప్పటికీ తీవ్రమైన రక్తస్రావం జరగడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య పార్వతి, కుమార్తె, కుమారుడు ఉన్నారు. భార్య పార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం సర్వజన ఆస్పత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- పాతపట్నం

స్థానిక ప్రభుత్వ కళాశాల వద్ద గురువారం జరిగిన ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డాడు. ప్రహరాజు పాలెంకు చెందిన ఇజ్జాడ గురునాథం, ఆయన భార్య చెంచమ్మ, ఇద్దరు మనవరాలుతో కలిసి ఆటోలో వస్తున్నారు. కళాశాల వద్ద ముందు ఉన్న ఓ ప్రయివేటు బస్సును ఆటో ఢీకొంది. ఈ ప్రమాదంలో గురునాథ, చెంచమ్మ, ఆటో డ్రైవర్ రాజారావులు గాయపడ్డారు. వెంటనే స్థానికులు స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

టెక్కలి రూరల్ : టెక్కలి-నౌపాడ రోడ్డులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. సంతబొమ్మాళి మండలం కప్పా నౌపాడకు చెందిన వాకాడజగన్ తన ద్విచక్ర వాహనంపై టెక్కలి వైపు వస్తున్నాడు. ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో టెక్కలి సబ్ కలెక్టర్ కార్యాలయ ఉద్యోగి చంద్రమౌళి, ఆయన కుమార్తె లిఖితకు గాయాలయ్యాయి. వీరిని జిల్లా సర్వజనాస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జగన్

పరిసరాలను పరిశీలిస్తున్న పోలీసులు

బంగారం షాపులో చోరీకి యత్నం

పలాస: కాశీబుగ్గ కెటి రోడ్డులో నిత్యం రద్దీగా ఉండే ఓ బంగారు షాపులు బుధవారం రాత్రి 10.30 గంటల ప్రాంతంలో దొంగలు ప్రవేశించి దోపిడీకి యత్నించారు. పలాసకు చెందిన వ్యాపారి సిందిరి సతీష్ కుమార్ సాయినాధ బంగార దుకాణం పెట్టి వ్యాపారం చేస్తుంటారు. బుధవారం రాత్రి 10.20 గంటలకు షాపును మూసి వెళ్లిపోయారు. గురువారం ఉదయం పొరుగున ఉన్న షాపు యజమాని ఆయనకు ఫోన్ చేస్తూ... వెనుకభాగాన సిసి శ్లాబ్ విరగొట్టి ఉందని చెప్పడంతో ఆయన హుటాహుటిన షాపులోకి ప్రవేశించారు. అయితే బంగారు ఆభరణాలు ఉన్న ప్రాంతం యథావిధిగా ఉన్నట్లు గుర్తించారు. అనంతరం కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు. డిఎస్‌పి పి.శ్రీనివాసరావు, సిఐ విజయానంద్ సంఘటన స్థలానికి చేరుకొని షాపు యజమానికి వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీకాకుళం నుంచి క్లూస్టీమ్ సభ్యులు వచ్చి సిసి కెమెరాతో పాటు సిసి శ్లాబ్ విరగొట్టిన ప్రాంతాన్ని పరిశీలించి వేలిముద్రలు సేకరించారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

ఎంపిడిఓల బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి- పలాస

పలాస ఎంపిడిఓగా ఎన్.రమేష్‌నాయుడు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎంపిడిఓగా పనిచేస్తూ ఎన్నికల నేపథ్యంలో బదిలీపై పార్వతీపురం మన్యం జిల్లాకు బదిలీ అయ్యారు. ఎన్నికల అనంతరం మళ్లీ పలాస ఎంపిడిఓగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు మండల పంచాయతీ విస్తరణ అధికారి మెట్ట వైకుంఠరావు అదనపు బాధ్యతలు చేపట్టారు.

మందస : మండల అభివృద్ధి అధికారిగా వాయిలపల్లి తిరుమలరావు గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల సందర్భంలో విజయనగరం జిల్లా జామి బదిలీపై వెళ్లారు. ఎన్నికల అనంతరం మళ్లీ మందస ఎంపిడిఓగా విధుల్లో చేరారు. వీరికి మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు.

రికార్డులను పరిశీలిస్తున్న తహశీల్దార్ బాల

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ పి.బాల హెచ్చరించారు. మండలంలోని పాతటెక్కలిలో వంశధార కాలువ గట్టును గురువారం పరిశీలించారు. వంశధార అధికారులు, స్థానిక రైతు ఎగాల్ల సతీష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాలువకు సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. కాలువకు అవసరమైన భూమి గతంలో సేకరించి రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. అవసరం మేరకు వినియోగించి మిగిలినది విడిచిపెట్టాలన్నారు. కార్యక్రమంలో డిటి వి.గిరిరాజ్, ఆర్ఐ పవిత్ర, సర్వేయర్ తిరుపతిరావు, సర్పంచ్ ప్రతినిధి ధర్మరాజు, విఆర్ఓ మోహన్ పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలోని నెలివాడలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహి అంబేద్కర్ విగ్రహాన్ని ఎపి దళిత మహాసభ మండల ఆధ్వర్యాన ఏర్పాటు చేశారు. దీనిని జైభీమ్ భారత్ యుధ సంఘ అధ్యర్థులు ముక్కు రాము, దళిత మహాసభ మండల అధ్యక్షులు పిల్ల నీలయ్య గురువారం విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో దళిత మహాసభ గౌరవాధ్యక్షులు సాటి పోతయ్య, కార్యదర్శి నక్క ఆదినారాయణ, గత్తి గోవింద, సూర్యుడు, లండ రామప్పుడు, సాయిరామ్, యామల గోపాల్, లంక రమేష్ పాల్గొన్నారు.

వీల్‌చైర్లను అందజేస్తున్న శేషగిరి

జిల్లా ఆస్పత్రికి వీల్‌చైర్ల వితరణ

ప్రజాశక్తి- టెక్కలి రూరల్

టెక్కలి జిల్లా ఆస్పత్రికి గురువారం రెండు వీల్ చైర్లను టిడిపి మండల అధ్యక్షులు బగాది శేషగిరి సూపరింటెండెంట్ డాక్టర్ సూర్యారావుకు గురువారం అందజేశారు. ఇటీవల నిర్వహించిన ఆస్పత్రి అభివృద్ధి సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి దృష్టికి సిబ్బంది తీసుకొచ్చారు. మంత్రి ఆదేశాల మేరకు శేషగిరి రోగుల సౌకర్యార్థం రెండు వీల్‌చైర్లను అందజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కోళ్ల లవకుమార్, హనుమంతు రామకృష్ణ, దల్లి ప్రసాద్, కోళ్ల కామేశ్వరరావు, మట్ట సుందరమ్మ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికే నరసింహమూర్తి ఆదర్శం

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

ఉపాధ్యాయ వృత్తికే ప్రధానోపాధ్యాయులు కీర్తిశేషులు మణిపాత్రుని నరసింహమూర్తి ఆదర్శమని మండలంలోని బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రామకృష్ణ అన్నారు. పాఠశాల ఆవరణలో వ్యవస్థాపకులు, విశ్రాంత హెచ్‌ఎం, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కీర్తిశేషులు మనిపాత్రుని నరసింహామూర్తి విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల గ్రామమైన బోరుభద్ర లో 1975లో హైస్కూల్ తీసుకురావడం ఆయన గొప్పతనానికి నిదర్శనమన్నారు. ఆయన గుర్తింపుగా ఏటా పదో తరగతిలో క్లాస్ ఫస్ట్ విద్యార్థికి రూ.5 వేలు, ద్వితీయ స్థానం రూ.3 వేలు, తృతీయ స్థానం రూ.2 వేలు ప్రతిభా పురస్కారాలు ఇవ్వనునట్లు ఆయన మనవడు, జాతీయ బిసి సంఘం ప్రధాన కార్యదర్శి, జెన్‌టియు విజయనగరం సిండికేట్ మెంబరు డాక్టర్ రాజేష్ ప్రకటించారు. కార్యక్రమంలో సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం లక్ష్మయ్య, ఎంపిటిసి జయచిన్నారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నరసింహమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న హెచ్‌ఎం రామకృష్ణ

రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

ఆమదాలవలస: పట్టణ పరిధిలోని 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలో గల 11 కెవి టౌన్ - 2 ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించుట, విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 17న శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు విద్యుత్ శాఖ ఇఇ సత్తారు బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. పురపాలక సంఘ పరిధిలోని మెట్టక్కివలస, గేదెలవానిపేట, అల మాజీపేట, పంప్‌హౌస్ తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడునని, వినియోగదారులు అసౌకర్యాన్ని గమనించి తమ శాఖకు సహకరించాలని కోరారు.

సరుబుజ్జిలి: మండల పరిధిలోని 33/11 కెవి సరుబుజ్జిలి సబ్‌స్టేషన్ పరిధిలో గల 11 కెవి యరగాం ఫీడర్ పరిధిలో చెట్టుకొమ్మలు, ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతుల కారణంగా ఈనెల 17న ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు ఎలక్ట్రికల్ ఇఇ బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని కాగితాపల్లి, యరగాం, సుబ్బపేట, పెద్ద సవళాపురం తదితర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఆ ప్రకటనలో తెలిపారు. ఈ అసౌకర్యాన్ని ప్రజలందరూ గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

విద్యార్థికి సైకిల్ అందజేత

విద్యార్థిని శైలజకు సైకిల్‌ను అందజేస్తున్న ఉదయ్ కుమార్

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని నిమ్మతొర్లాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన మట్టా శైలజకు మాజీ వైస్ ఎంపిపి వండాన ఉదయ్ కుమార్ సైకిల్‌ను బహుకరించారు. గతేడాది 10వ తరగతి పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధించిన శైలజకు ఈ సైకిల్‌ను తన తండ్రి స్వర్గీయ వండాన తవిటి నాయుడు జ్ఞాపకార్థం బహుకరించినట్లు ఉదయ్ కుమార్ తెలిపారు. ప్రతి ఏడాది పది పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి సైకిల్‌ను బహుకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు పాండ్రంకి కృష్ణ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు తన తల్లిదండ్రులు శ్రీరాములు నాయుడు, సావిత్రమ్మల జ్ఞాపకార్థం నగదు పారితోషకం అందించారు. తెలుగు ఉపాధ్యాయులు సైరిగాపు శ్రీనివాసరావు తెలుగు సబ్జెక్టులో 96 మార్కులు దాటిన తొమ్మిది మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున అందజేశారు. గణిత ఉపాధ్యాయులు గణేష్ 98 మార్కులు దాటిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం తులసీ భాయి, ఎస్‌ఎంసి చైర్మన్ పనస సీతమ్మ, యార్లంకి గోవింద, గురుమూర్తి, మహేష్, ముద్దాడ కృష్ణ, నారాయణరావు, వెంకటరావు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకం

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని కొర్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గతేడాది 10వ తరగతి పరీక్షల్లో తెలుగు సబ్జెక్టులో అధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. గురువారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గత ఏడాది 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో తెలుగు సబ్జెక్టులో వంద మార్కులకు 91 మార్కులు పైబడి సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.వెయ్యి చొప్పున 11 మంది విద్యార్థులకు సర్పంచ్ సనపల అన్నపూర్ణ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు అడపా శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్సాహ పరిచేందుకు, తెలుగుపై మక్కువ పెంచేందుకు ఈ ప్రోత్సాహకాలు అందించడం జరిగిందన్నారు. పాఠశాల హెచ్‌ఎం గేదెల యమున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాన్ని అందజేస్తున్న సర్పంచ్ అన్నపూర్ణ

పాఠశాలకు బీరువా వితరణ

బీరువాను అందజేస్తున్న దాతలు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

మండలంలోని పొల్లాడ పాఠశాలకు మన ఊరు సేవా సమితి సభ్యులు రూ.30 వేలు విలువ చేసే బీరువాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం వితరణగా అందించారు. దీనిని హెచ్‌ఎం చింత అప్పారావుకు అందజేశారు. పొల్లాడ పెద్దలు, విద్యా అభిమానులు రూ.15,500 విలువ చేసే ప్రింటర్ వితరణగా ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ అట్టాడ గోవిందరావు, కొన్న లక్ష్మణరావు, కె.చిన్నారావు, ప్రగడ శ్రీనివాసరావు, లోళ్ల కృష్ణారావు, అట్టాడ శ్రీనివాసరావు, లక్కోజి గణేష్, మార్పు రవి, జామి రాము, అట్టాడ సుభాష్ పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఎస్‌సి వర్గీకరణ వ్యతిరేక ర్యాలీ

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

ఎస్‌సిల ఐక్యవేదిక పోరాట సమితి ఆధ్వర్యాన ఎస్‌సి వర్గీకరణ వ్యతిరేక ర్యాలీ గురువారం నిర్వహించారు. ఎస్‌సిల ఐక్య వేదిక పోరాట సమితి అధ్యక్షులు సెల్లా దేవరాజు, బహుజన టీచర్ల అసోసియేషన్ అధ్యక్షుడు నగిరి మోహనరావు ఆధ్వర్యాన పట్టణంలోని పురవీధుల్లో ర్యాలీ చేపట్టారు. ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు నిరసనగా స్థానిక టౌన్‌లోని, పాతబస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అక్కడ నుంచి దాసన్నపేట కూడలి నుంచి ర్యాలీ నిర్వహించి పాత బస్టాండ్ వద్ద మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు.

అందజేసిన సైకిళ్లతో విద్యార్థులు

పేద విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

ప్రజాశక్తి- పొందూరు

మండలం తాడివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 14 మంది పేద విద్యార్థులకు వసుధైక కుటుంబం ఫౌండేషన్ సైకిళ్లను ఉచితంగా అందజేశారు. ఈ సైకిళ్లను సర్పంచి తమ్మినైన మణెమ్మ, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్‌పర్సన్ తమ్మినైన అమ్మాజీ చేతులమీదుగా పంపిణీ చేశారు. వసుధైక కుటుంబం ఫౌండేషన్ గతంలో కూడా తల్లిదండ్రులు లేని పేద విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయడం జరిగిందని హెచ్‌ఎం బల్ల కంటయ్య తెలిపారు. ఇదే పాఠశాలలో చదువుతున్న మరికొంత మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు కూడా ప్రతి నెల అందజేస్తున్నారన్నారు. అలాగే 38 విద్యార్థులకు టీ షర్టులను అందజేశారు.

ప్రారంభానికి సిద్ధమైన అన్న క్యాంటీన్

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలో రైతు బజార్ పక్కన ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ భవనం ప్రారంభానికి సిద్ధమైంది. 2014 - 2019లో అప్పటి టిడిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అన్నా క్యాంటీన్‌లు ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల ప్రజలకు రూ.5కే ఆకలి తీర్చిన అన్నా క్యాంటీన్లను 2019లో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూసి వేశారు. 2024 ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా సిఎం చంద్రబాబు టిడిపి అధికారంలోకి వస్తే అన్నా క్యాంటీన్‌లను పున్నప్రారంభిస్తామని హామీఇచ్చారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆదేశాలతో మున్సిపల్ అధికారులు అసంపూర్తి నిర్మాణంగా ఉన్న అన్నా క్యాంటీన్ భవన నిర్మాణాన్ని శరవేగంగా పూర్తి చేయడం జరిగింది. అందరినీ ఆకర్షించే పసుపు రంగు ప్రవేశ ద్వారానికి అటువైపు టిడిపి వ్యవస్థాపకుడు ఎన్‌టిఆర్, ఇటువైపు సిఎం చంద్రబాబు నాయుడు ఫోటోలతో ముస్తాబై పలువురిని ఆకట్టుకుంటుంది.

ప్రారంభానికి సిద్ధంగా ఉన్న అన్న క్యాంటీన్